శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# సియం కాన్వాయ్‌ని అడ్డుకున్న బిజెపి నేతలు



**కావలి, మే 12 ప్రభాతవార్త** చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి కావలికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వస్తున్నారన్న విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ బిజెపి నేతలతో శుక్రవారం కావలిలో అడుగుపెట్టారు. సియం పర్యటన బందోబస్తు చేస్తున్న పోలీస్ బలగాల కళ్లుగప్పి ఒక్కసారిగా ఈ



నేతలు సియం కాన్వాయ్ వచ్చే ఓవర్ బ్రిడ్జి సెంటర్‌కు పరుగులు తీశారు. అవినీతిపరుడైన కావలి ఎమ్మెల్యేపై చర్యలు చేపట్టాలంటూ నినాదాలు చేస్తూ రావడంతో పోలీసులు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. సియం కాన్వాయ్ బ్రిడ్జి సెంటర్‌కు చేరుకోవడం, అదే సమయంలో పోలీసుల కళ్లుగప్పి బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ బిజెపి నేతలతో కావలి ఎమ్మెల్యేపై విమర్శల నినాదాలతో ఒక్కసారిగా రావడంతో పోలీసులకు దిక్కుతోచ లేదు. దిక్కుతోచని పరిస్థితిలో వున్న అక్కడ వున్న పోలీస్ బలగాలు బిజెపి నేతలను చుట్టుముట్టారు. ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది. ఏ నిమిషంలో ఏమి జరుగుతుందో అన్న భయానక వాతావరణం ఏర్పడింది. బిజెపి నేతలు, పోలీసుల మధ్య పెనుగులాటలు, తోపులాటలు, కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఈ పెనుగులాటలో బిజెపి నేతలు కిందపడ్డారు. కింద పడ్డ ఒక నేత తలను పోలీస్ అధికారి రెండు కాళ్ల మధ్య నలువుతున్న సంఘటన వైరల్ అయింది. భరత్‌కుమార్‌ను పోలీసులు చుట్టుముట్టి లాగివేస్తూ పోలీస్ జీపులో బలవంతంగా ఎక్కించారు. అయినా ఆయన వెనక్కితగ్గకుండా సియం కాన్వాయ్‌కు అడ్డుపడేందుకు ఉరకలు తీశారు. పోలీస్ బలగాలు అడ్డుపడి జీపులో ఎక్కించారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి అరచకాల దోపిడీపై సియం విచారణ జరపాలని పెద్దపెద్దగా కేకలు వేశారు. పోలీసులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వార్త రాష్ట్ర వ్యాప్తంగా మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర సంచలనం సృష్టించింది. బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమర్ యాదవ్ చేసిన సాహసం బిజెపి అగ్రనేతల్ని ఆకర్షించింది. భరత్‌కుమార్‌తో పాటు యువమోర్చ రాష్ట్ర నాయకులు మొగరాల సురేష్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్ తదితర నేతల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏ పోలీస్ స్టేషన్‌కు తరలించారో పోలీసులు వివరాలు చెప్పడం లేదు.

# రెడ్‌క్రాస్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈనెల 15

**నెల్లూరు మే 12, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ పాలకవర్గానికి గతనెలలో ఎన్నికలు జరిగిన విషయం విధితమే. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన తుది తీర్పునకు లోబడి ఈనెల 15వ తారీఖున ఉదయం 9గంటల నుండి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని, సొసైటీ మెంబర్లు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు తెలియచేస్తున్నామని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల అధికారి శుక్రవారం ఒ ప్రకటనలో తెలియచేశారు.

# బొల్లినేనితో కలసి ఉదయగిరిని అబివృద్ధి చేస్తాం



**కలిగిరి, జూన్12, ప్రభాతవార్త;** వెనుకబడిన ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధికోసం మాజీ యంఎల్‌ఏ బొల్లినేని వెంకట రామారావుతో కలసి ముందుకు పోతామని ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బొల్లినేని క్యాంప్‌కార్యాలయంలో బొల్లినేని వెంకట రామారావుతో శేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఇరువురు ఒకరికొకరు కుశల ప్రశ్నలు వేసుకున్నారు. అనంతరంజరిగిన విలేఖర్ల సమావేంలో మేకపాటి మాట్లాడుతూ తాను ఇండిపెండెట్ శాసన సబ్యుడినన్నారు. ఉదయగిరి అబిశీద్ధికోసం పాటు పడే వ్యక్తినన్నారు. నియోజకవర్గంలో అవసరమైన చాలా పనులు అర్ధాంతరంగా నిలిచి పోయాయన్నారు. అందుకనే ఉదయగిరి అబివృద్ధికోసం బొల్లినేనిని కలవడం జరిగిందన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అన్నిరంగాలలో వెనుకబడిన ప్రాంతమన్నారు. ఉదయగిరిని అబివృద్ధిని చేయాలంటే బొల్లినేనితో కలసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే ఈ మర్యాదపూర్వక కలయిక అన్నారు. టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట మారావు మాట్లాడుతూ మేకపాటి కుటుంభం వైయస్‌కుటుంబానికి నమ్మిన బంటులా పనిచేసిందన్నారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మేకపాటి రాజమోహనఌడ్డి వైయస్ కుటుంబం కోసం త్యాగాలు చేశారన్నారు. ఉదయగిరి అబివృద్ధి ఒక్క తెలుగుదేశంతోనే సాధ్యమని నమ్మినందునే ఈనాడు శేఖర్‌రెడ్డి ఇక్కడికి రావడం జరిగిందని తమ ఇద్దరి కలయిక మర్యాదపూర్వకంగా మాత్రమే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చీమల తాతయ్య, కాకుమహేష్, అబ్బయ్య నాయుడు, రైతు నరేంద్ర, సుబ్బారావు, అక్కపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో నర్సుల పాత్ర ఉన్నతమైనది



**నెల్లూరు, మే12 ప్రభాతవార్త-విద్య** అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలను శుక్రవారం నగరంలోని స్థానికవేదాయపాలె ం శ్రీదుర్గా ఎడ్యుకేషనల్ సొసైటీ లో సె ంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్, కేంద్ర సమాచార -ప్రసార మంత్రిత్వశాఖ, పిఎంపి అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ఘంనగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరమస్తు నాగసాయి సూరి పాల్గొని మాట్లాడారు. మానవత్వం , సేవా గుణాల సమ్మిళితంగా సేవలు అందించిన ఫ్లోరెస్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతిఏటా అంతర్జాతీయ నర్సుల దినత్సోవం జరుపుకోవటం జరుగుతుందన్నారు. ఇటలీ ఆసుపత్రుల్లో శుచి శుభ్రత అద్వానంగా ఉండి అనేకమంది ప్రాణాలుకోల్పయిన సందర్భంలో నైటింగేల్ చేసిన సేవలు అందరికి స్పూర్తి_దాయకమన్నారు. ఆంధ్రప్రదేశ్‌వర్కింగ్ జర్నలిస్ట యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, పిఎంపి అసోసియేషన్ నాయకులు వేణుగోపాల్ లు మాట్లాడుతు వైద్యులు అందించే సేవలు తరువాత బాధితులు కోలుకునేందుకు నర్సులుచేసే సేవలు అధికంగా ఉంటాయన్నారు. రాష్ట్రపతి ప్రతి ఏటా నేడు బహుమతులు ప్రదానం చేయటంమే నర్సుల గోప్పతనాన్ని చాటి చెబుతుందన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందించిన సీనియర్ నర్సు ఉమా మహేశ్వరిని శాలువాలు కప్పి సత్కరించారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన నర్సులకు ప్రతిబా పురస్కారానలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ ట్రస్టు చైర్మన్ రసూల్, ట్రస్టు ప్రిన్సిపాల్ దుర్గారెడ్డి, కరస్పాండెంట్‌ప్రదీప్, వినోదిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశాఖలో ఖాళీల భర్తీకి చర్యలు

**నెల్లూరు మే 12, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఎన్‌హెచ్‌ఎం విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టామని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టు విధానంలో పీడియాట్రిషియన్ పోస్టులు-2 (టెలిమెడిసన్ హబ్ ఆత్మకూరులో ఒకటి, డైస్ సెంటర్‌లో-1) జనరల్ మెడిసిన్‌లో-1 (ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి) పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు. నెల్లూరు పెద్దాసుపత్రిలో ఖాళీగా ఉన్న న్యూట్రిషియన్ కౌన్సిలర్ పోస్టును సైతం ఎన్‌హెచ్‌ఎం విభాగం ద్వారా భర్తీ చేస్తున్నామన్నారు. ఈనెల 15లోపు అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులు, సర్టిఫికేట్లతోపాటుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

# చంద్రబాబుకు ఓటేస్తే పేదల స్కీమ్‌లన్ని గల్లంతు





## ప్రజలు ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి





**కావలి, మే 12 ప్రభాతవార్త** పొరపాటున ఈ సారి చంద్రబాబునాయుడుకు ఓటేస్తే పేదల స్కీమ్‌లన్ని గల్లంతవుతాయని, పేదల బ్రతుకులు అదోగతి పాలవుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనోహ్మన్‌రెడ్డి ప్రజలకు హెచ్చరికలు చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి ఉదయగిరి రోడ్డులోని మున్సిపల్ మినీ స్టేడియంలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో సియం మాట్లాడారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టివి 5 ఒక ముఠాగా ఏర్పడి తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ప్రజలు మోసపోకుండా అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ నేతల, ఛానళ్లపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనదైన శైలిలో ఎక్కువ సమయం పాటు విమర్శనాస్త్రాలు సంధిస్తూ విరుచుకుపడ్డారు. రాత్రికిరాత్రి జి.వి.రావు లాంటి వ్యక్తుల్ని ఆర్థికవేత్తలుగా, మరికొంతమందిని విశ్లేషకులుగా ట్యాగ్ వేసి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ కుట్రలు పన్నుతున్నారన్నారు. సినిమా రికార్డు డాన్సులు, పాటలు పాడుతున్న జి.వి.రావుకు ఆర్థికవేత్త ముసుగువేసి మన ప్రభుత్వంపై నిందలు వేయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేదవాళ్లు, పెత్తందార్ల మధ్య వార్ సాగుతోందన్నారు. పేదవారి ప్రతినిధిగా తాను వున్నానన్నారు. తనకు దేవుడు, ప్రజలే అండ, దిక్కు అన్నారు. పొరపాటున ఈ ముఠాకు ఓట్లు వేస్తే పేద వారి బతుకులు అగమ్యగోచరంగా మారుతాయన్నారు. పేదలకు, ప్రజలకు మంచి చేయాలన్న తపనతో సచివాలయాలు ఏర్పాటు చేశానన్నారు. లంచాలు, అవినీతికి చెరమగీతం పాడానన్నారు. బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నానన్నారు. చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, ఈ ఎల్లో మీడియాకు పట్టంకడితే దోచుకొని దాచుకుంటారని ఆరోపణానాస్త్రాల్ని సంధించారు. మరో 15-20 సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులోనే మాట్లాడతారన్నారు. దేశంలోనే లేని విధంగా ఈ రాష్ట్రంలో చదువుకున్న ప్రతి ఒక్కరు ఇంగ్లీషులోనే మాట్లాడే రోజులు వస్తాయన్నారు. అందుచేత అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని అర్హులందరికి సంక్షేమ పథకాలు, పెన్షన్లు అందిస్తున్న ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలు ఆలోచించాలన్నారు. ఇప్పటికే చంద్రబాబు, దత్తపుత్రుడు, ఎల్లో మీడియా నేతలు కొత్తగా పుట్టుకొస్తున్న ఆర్థికవేత్తలు, విశ్లేషకులు మాట్లాడుతున్నట్లు వారి ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలన్ని రద్దు చేసేలా తీర్మానించుకున్నట్లు తెలుస్తుందని ముఖ్యమంత్రి ప్రజలకు తెలిపారు. ఈ సభలో మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ధర్మాన ప్రసాదరావు, అంబటి రాంబాబు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు ఆనం అరుణమ్మ, బూచేపల్లి వెంకాయమ్మ, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణచక్రవరి, తూమాటి మాధవరావు, మేరిగ మురళీధర్, చంద్రశేఖర్‌రెడ్డి, శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, కిలివేటి సంజీవయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డిలు పాల్గొన్నారు.

## హెలిప్యాడ్ వద్దకు వికలాంగులను పిలిపించుకున్న సియం



ముఖ్యమంత్రి బహిరంగ సభ నుంచి శుక్రవారం హెలిప్యాడ్ వద్దకు వెళ్తున్న సమయంలో ఆయన కాన్వాయ్‌కు వికలాంగులు కనపడేలా నిరీక్షించడం, కాన్వాయ్‌ని ఆపి వారందరిని హెలిప్యాడ్ వద్దకు తీసుకురమ్మని సియం అధికారులను ఆదేశించారు. అధికారులు ఆఘమేఘాలపై ఏడు మంది వికలాంగుల్ని హెలిప్యాడ్ వద్దకు తీసుకెళ్లారు. వారిని చూసి సియం స్పందించారు. వారి వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే ముఖ్యమంత్రి తక్షణ సాయం కింద లక్ష రూపాయలు అందజేశారు. అవసరమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్‌ని ఆదేశించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఆర్డీవో శీనానాయక్‌ల సమక్షంలో తక్షన సాయం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల వంతున చెక్కులను అందజేశారు. ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం మేదరమెట్లపాళెంకు చెందిన దివ్యాంగులు మర్రిపూడి సుబ్బారావు, ఇదే జిల్లాకు చెందిన వలేటివారిపాళెం మండలం కలవల్ల గ్రామానికి చెందిన దుగ్గిరాల రాఘవ, కలిగిరి మండలానికి చెందిన బత్తిన షణ్ముకకుమార్, సర్వేపల్లికి చెందిన నోసం అమూల్య, అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం వేల్పుచెర్లవారిపల్లి గ్రామానికి చెందిన పిడతల నాగరాజు, కావలి చెంచుగానిపాళెంకు చెందిన పోసిన వెంకట్రావు, నెల్లూరు పొదలకూరు మండలం ఊట్లపాలెంకు చెందిన వెంకట అఖిల్‌లకు లక్ష రూపాయల లెక్కన తక్షణ సాయం అందజేశారు. వారి వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా నమోదు చేసుకొని ప్రభుత్వ పరంగా అండగా వుంటామని భరోసా ఇచ్చారు.

# ఎన్నడూ లేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం



**వెంకటాచలం మే 12 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజక వర్గాన్ని ఎవ్వరు చేయని విదంగా అభివృద్ధి చేసి చూపించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో పని చేసి ప్రజా ప్రతినిదులు ఎవ్వరు చేయని విదంగా పూర్తి స్థాయిలో ప్రజలకు రైతులకు కావలని అవసరాలు గుర్తించి పూర్తి చేశామన్నారు. శుక్రవారం అనికేపల్లిలో రెండువ రోజు జరిగిన గడప గడప మన ప్రభుత్వ కార్యక్రములో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గోన్నారు. దాన్య కోనుగోలు విషయంలో ప్రభుత్వ జోక్యం అవసరము లేకుండా అదిక దరలకు రైతులు దాన్యాన్ని అమ్ముకోవటం జరిగిందన్నారు. కనీసం మద్దతు దర కన్నా 10 శాతం అదనంగా రైతులు దాన్యాన్ని విక్రయించుకోవటం జరిగిందన్నారు. రెండు వరాలులో గడప గడప కార్యక్రము ముగిస్తుందని గడప గడపలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు, ప్రజల ముంగిటకే ప్రతి కార్యక్రమును తీసుకోని వచ్చి అమలు చేశామన్నారు. అనికేపల్లి గ్రామంలో 5, కోట్ల రూపాయలతో గ్రామాని అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. మన జిల్లా నుంచి సిఎం చరిత్రమైన నిర్ణయం చుక్కలు భూములను నిషేద జాబితాల నుంచి తోలిగించి రైతులకు పత్రాలు అందజేయటం జరిగిందన్నారు. దశబ్దాలు కాలం నుంచి రైతులు ఇబ్బంది పడుతున్న చుక్కల భూముల సమస్యలను తోలిగించడంతో ఎంతో మంది రైతులకు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు, 43,270 ఎకరాలు రాష్టంలో 20 వేల కోట్ల ,రూపాయలు విలువ భూములను రైతులకు విముక్తి కల్పించామన్నారు. ప్రదీప్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రామస్తులు మంత్రి కాకాణికి మంగళ హారతితో ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రములో ఎంపీడివో సుస్మిత, ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి ,మోహన్‌నాయడు, భాస్కర్‌నాయడు జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య తదితరులు పాల్గోన్నారు.

## డిసిపల్లిలో దొంగల బీభత్సం - ఓ ఇంట్లో చోరీ

## - 5సవర్ల బంగారు, 30వేల నగదు చోరీ

**మర్రిపాడు, మే12ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం డిసిపల్లిలో కత్తి దొరసానమ్మ ఇంట్లో గురువారం రాత్రి దొంగలు బీభత్సం చేశారు. ఈసందర్భంగా గుర్తు తెలియని దుండగులు ఇంటితాళాలను పగులగొట్టి బీరువా పగులగొట్టి 5సవర్ల బంగారు, 30వేల నగదును చోరీ చేశారు. ఈసంఘటన డిసిపల్లిలో సంచలనం కలిగించింది. ఈమేరకు బాధితురాలి వివరాలిలా ఉన్నాయి. కత్తి దొరసానమ్మ గురువారం రాత్రి అచ్చమాంబగుడిలో తమ బంధువుల పెళ్ళికి హాజరై తిరిగి డిసిపల్లిలోని తన స్వగృహానికి చేరుకున్నారు. తన బంగారు ఆభరణాలను బీరువాలో ఉంచి పక్కనే ఉన్న సోదరి ఇంట్లో నిద్రిస్తున్నారు. గుర్తుతెలియని దుండగులు ఇంటి తలుపులు పగులగొట్టి లోనికి చొరబడి బీరువాను పగులగొట్టి బీరువాలో ఉన్న సుమారు 5సవర్ల బంగారు, 30వేల రూపాయల నగదును దొంగిలించినట్లు బాధితురాలు పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మర్రిపాడు ఎఎస్ఐ శ్రీనివాసులురెడ్డి శుక్రవారం డిసిపల్లికి వచ్చి చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

# శేషవాహనంపై కొలుదీరిన కామాక్షితాయి



**బుచ్చి మే 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో ని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి శేషవాహనోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని స్వామి వారిని అత్యంత సుందరంగా గజమాలలతో అలంకరించారు. అమ్మవారు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని స్వామి వారిని దర్శించుకొని పరవశించారు. ఉభయకర్తలుగా దివంగత మేనకూరు ఆదిశేషారెడ్డి కుమారుడు, ఎం రమణారెడి వ్యవహారించారు.

**తిరుచాఉత్సవంలో స్వామివారు అమ్మవారు**

కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తిరుచాఉత్సవంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా శ్రీశైలం శ్రీనివాసులు కుమారులు వ్యవహారించారు. కార్యక్రమంలోను ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

**నేడు పురుషామృగవాహనోత్సవం**

శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి పురుషామృగవాహనంపైన భక్తులకు దర్శనమివ్వనున్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గోని స్వామి వారిని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, పాలక మండలి సభ్యులు కోరారు.

## లోకోస్ యాప్‌పై అవగాహన చేసుకోవాలి



**సైదాపురం మే 12 ప్రభాతవార్త:** పొదపు గ్రూప్‌లకు సంబందించి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లోకేస్ యాప్‌పై అవగాహన చేసుకోవాలని ఎంపిఎం రాధమ్మ తెలిపారు.స్ధానిక సమైక్య కార్యలయంలో ఇఒఎలకు లోకోస్ యాప్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు గ్రామాలలో ఉన్న పొదుపు గ్రూప్‌లు సభ్యులకు సంబంధించిన పూర్తి డేటా తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. తప్పులు లేకుండా యాప్ ద్వారా వివరాలు నమోదు చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో సిసిలు ఇఒఎలు తదితరులు పాల్గోన్నారు.

## రైతు భరోసా కేంద్రం పరిశీలన

**సైదాపురం మే 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి పరిశీలించారు. రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకా లపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట పంచాయితీ కార్యదర్శి జిలాని బేగ్,సిబ్బంది ఉన్నారు.



## ప్రకృతి వ్యవసాయం చేస్తున్న భూముల పరిశీలన



**ఆత్మకూరు ,మే12ప్రభాతవార్త:** ఆత్మకూరు ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కాలేజ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ భాగంగా ప్రకృతి వ్యవసాయ విధానం తెలుసుకునేందుకు ఆత్మకూరు మండలం కరటంపాడులోని రైతుభరోసాకేంద్ర పరిధిలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న భూములను పరిశీలించారు. గ్రామంలోని నర్సింహారావ్ అనే రైతు నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని విద్యార్థులు సందర్శించి ప్రనకృతి వ్యవసాయ విధానంలో భాగంగా 30రకాల విత్తనాలు పచ్చిరొట్ట ఎరువుతో సాగుచేస్తున్న ప్రకృతి వ్యయసాయ విధానాన్ని తెలుసుకున్నారు. ఆరోగ్యకరమైన పంటలు పండించే ఆర్గానిక్ వ్యవసాయ విధానాన్ని ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు తమ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో వ్రాసుకున్నారు. క్షేత్ర ప్రదర్శన అనంతరం రైతుభరోసాకేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ అధికారులుబీజామృతం విత్తన శుద్ధి రసాయనాన్ని తయారుచేసి చూపించారు. విద్యార్థులకు ప్రకృతి వ్యయసాయంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రనకృతి వ్యవసాయం సిబ్బంది సుబ్బమ్మ, సుబ్బరాయుడు, కాశీ వీరనారాయణ, నాగరాజు, దొరసనామ్మ, రైతు భరోసాకేంద్రంకు చెందిన యస్దాని, శ్రావణి పాల్గొన్నారు.

## 22న ఉపకరణాల పంపిణీకి గుర్తింపు కార్యక్రమం

**ఆత్మకూరు,మే12ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 22న విభిన్న లోపాలున్న దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేసేందుకు గుర్తింపు శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు . కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ, ఎఎల్ఐఎంసిఒ వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరం సహకారంతో నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసేందుకు ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 22న ఉదయం 10గంటలకు గుర్తింపు శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరాన్ని నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .

## 10వ తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



**మర్రిపాడు,మే12ప్రభాతవార్త:** మండలంలోనిచుంచులూరు ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 500మార్కులకు పైగా సాధించి ప్రతిభ చూపిన విద్యార్థులను పూర్వ విద్యార్థి ప్రవాస భారతీయుడు చింతంరెడ్డి సుదర్శన్‌రెడ్డి ఘనంగా సత్కరించి 7500రూపాయలు ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారా ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ప్రభుత్వ పాఠశాలల్లో నాన్యమైన విద్య లభిస్తుందని, ప్రనభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, చింతంరెడ్డి సిద్దారెడ్డి, జయమ్మ, డాక్టర్ స్వాతి, కలిశెట్టి రాజేంద్రకుమార్, దువ్వూరు సురేష్‌కుమార్, తంగేడుపల్లి సుబ్బయ్య, వనం విఠల్‌కుమార్, వాసుదేవ్, విద్యార్థులు నవ్యశ్రీ, ఆకాష్, చంద్రిక, ఖాజామొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవా కార్యక్రమాలను చేసే వారిని అభినందించాలి



**ముత్తుకూరు,మే12,ప్రభాతవార్త:** ప్రజలకు నిత్యం సేవా కార్యక్రమాలు చేసే వారిని అభినందించాలని సర్పంచ్ ఆలపాక శీనయ్య అన్నారు.శుక్రవారం పంటపాలెం పంచాయతీలో సెబ్‌కార్ప్,ఎల్‌వికమ్యూనిటీ ఐకేర్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ సెంబ్‌కార్ప్,ఎల్‌విపిఈఐ కమ్యూనిటీ ఐకేర్ సౌజన్యంతో పేదప్రజల కోసం ఉచిత కంటి పరిక్షల వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించిఅవసరమైన వారికి ఆపరేషన్లు చేయించి కంటి అద్దాలు అందచేలా ఎల్‌విఐప్రసాదా ఐఇన్స్టిట్యూట్ చర్యలు తీసుకుంటుందన్నారు.చిన్నచిన్న లోపాలు ఉన్నవారికిమందులు అందజేశారు.గ్రామంలో ఏ ఒక్కరూ కంటిసమస్యలతో బాధపడకూడదని ఉద్దేశంతోనే కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్న వారిని ఆయన అభినందించారు.అలాగే కొన్ని రోజుల క్రితం సునీల్ క్లీనిక్ ద్వారా వైద్యశిబిరం నిర్వహించామని,అలాగే చుట్టుపక్కల పరిశ్రమల వారితో మాట్లాడి ప్రజలు ఆరోగ్య భద్రతకు మెడికల్ క్యాంపులు నిర్వహించి వారికి ఉచిత మందులు అందించేలాగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం,పంచాయతీ కార్యదర్శి రావుల వెంకటేశ్వర్లు,సిబ్బంది భవాని,సులోచన,జరీఫా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాకాణి సహకారంతో పంటపాలెంలో పలు అభివృద్ధి పనులు



**ముత్తుకూరు,మే12,ప్రభాతవార:** వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సహకారంతోనే పంటపాలెంలోనే అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని పంటపాలెం సర్పంచ్ ఆలపాక శీనయ్య అన్నారు.శుక్రవారం పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను దగ్గరుండి పరరిక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో గడగగడపకి మన ప్రభుత్వం పంటపాలెం పంచాయతీలో నిర్వహించడం జరిగిందని డ్రైన్లు ఏర్పాటుకు నిధులు కావాలని మంత్రి కోరిన వెంటనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిధులు 20లక్షల రూపాయలు,పంచాయతీలో సాధారణ నిధులు 20లక్షలు మొత్తం 40లక్షల రూపాయలతో మంగళిగుంట కాలనీ,సీవి శేషారెడ్డి కాలనీకి డ్రైనేజీ కాలువల నిర్మాణం చేస్తున్నామన్నారు.మంత్రి హయాంలోనే పంచాయతీని ఆదర్శ పంచాయతీని తీర్చి దిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ పనులు అన్ని పూర్తిఅయిన వెంటనే మంత్రి చేతుల మీదుగా అభివృద్ధి ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## అంజనీ వైద్యశాల ఉచిత వైద్యశిబిరం



**సంగం మే 12 ప్రభాతవార్త:** సంగం మండలం దువ్వూరు గ్రామంలో అంజనీ వైద్యశాల ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.సాయిబాబా మందిరం త్ర యోదశ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు అంజనీ వైద్యశాల డాక్టర్,పిఎంపి సభ్యులు డాక్టర్ శ్రీహరి తెలిపారు.ఈకార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలకు ఉచితంగా మందులు పంపిణి చేశారు.పావూలూరు మాదవ్ షుగర్ వైద్యనిపుణుల చే షుగర్ రక్త పరీక్షలు చేశారు.ఈకార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గోన్నారు.ఈ సందర్బంగా డాక్టర్ శ్రీహరిబాబు మాట్లాడుతు అనేక సంవత్సరాల నుండి ఏటా ఈవైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సీఎం పర్యటన దృశ్యమాలిక




















## వైద్య రంగంలో నర్సుల పాత్ర ఎనలేనిది



**కోవూరు, మే 12 ప్రభాతవార్త :** వైద్య రంగంలో నర్సులు చేస్తున్న సేవలు కొనియాడదగినవని , కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలకు సైతం తెగించి వారు అందించిన సేవలు చరిత్రలో నిలిచి పోయాయ యని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్ర వారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వ ర్యంలో ఆస్పత్రిలో పనిచేస్తున్న 15 మంది నర్సులకు మెమెంటో , శాలువా, గిఫ్ట్‌తో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వం, సేవా నైపుణ్యం అందించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని అంతర్జాతీయ నర్సుల జయంతిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల అమ్మలాంటి వారి ఆదరణ ఎవరూ మరువలేరన్నారు. వైద్యరంగంలో వైద్యులు అందించే సేవల కంటే అమ్మలా రోగులను అక్కున చేర్చుకుని ఆదరించే నర్సుల సేవలే ఎనలేనివన్నారు. ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి మాట్లాడుతూ మహమ్మారి కరోనా సమయంలో సొంత బంధువులే రోగి దగ్గరకు రాని పరిస్థితిలో కూడా నర్సులు ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా వారు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. తల్లి గర్భంలో నుంచి వచ్చిన శిశువును సురక్షితంగా మాతృమూర్తి ఒడిలోకి చేర్చడంలో నర్సులు చేస్తున్న సేవలకు కొలమానం ఏదీ లేదన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేత మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రభావతి చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీ య మన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అనూప్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు పి. హితేష్‌కుమార్, పి.మారుతీ తన్మయ్‌లు ప్రసంగించారు. అనంతరం నర్సులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మం లో ఆస్పత్రి వైద్యులతో పాటు హెడ్ నర్సులు, నర్సులు ఉన్నారు. అంతకముందు నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## జగనన్న విద్యాకానుక పంపిణీలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, మే 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక పేరిట పంపిణీ చేయనున్న విద్యా వస్తువుల పంపిణీలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తితో కలిపి సీఆర్‌పీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజూ ఈ పాఠశాలలోని గోడౌన్‌లలోకి వచ్చే జగనన్న కానుక విద్యా వివరాలను ఎప్పటికప్పుడు ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మొత్తం జగనన్న విద్యాకానుకలు వచ్చిన తర్వాత పాఠశాల వారీగా పంపిణీ చేసే ఈ జగనన్న విద్యాకానుకల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసుకుని అనంతరం వాటిని పాఠశాలకు పంపేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నాడు-నేడు పనులపైసీఆర్‌పీల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షలో మండలంలోని అన్ని పాఠశాలల సీఆర్‌పీలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అన్ని మాఫియాలే



కోవూరు, మే 12ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మట్టి మాఫియా, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియాలతో కోవూరు నియోజకవర్గం నిండిపోయిందని బీజేపీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఐ. వెంకట రాఘవేంద్రరావు తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిరి రిజర్వాయర్ అన్ని మండలాలకు కల్పతరువు అయితే అటువంటి రిజర్వాయర్‌కు సంబంధించి ఎర్రమట్టి కట్టలను అక్రమంగా తోలడం వలన కట్టలు పూర్తిగా బలహీన పడ్డాయన్నారు. కోవూరు చెరువు పూర్తిగా ఆక్రమణలకు గురవడం వలన ఇటీవల వచ్చిన వరదలకు కోవూరు పట్టణంలో ఇళ్లు ముంపుకు గుర య్యాయన్నారు. గతంలో జాతీయ స్థాయిలో అవార్డు తెచ్చుకున్న కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ప్రస్తుతం కళావి హీనంగా మారిందన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి తాము అధికాంలోకి వ్తే షుగర్ ఫ్యాక్టరీకి పూర్వవైభవం తెస్తామని పార్టీలు చెబుతున్నాయని, కానీ అది ఆచరణలో లేదన్నారు. ప్రదానమంత్రి ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం వైసీపీ నాయకులకు కల్పతరువుగా మారిందన్నారు. సోమశిల నుంచి బంగాళాఖాతం వరకు నిర్మించిన పొర్లుకట్టల విషయంలో కూడా ఆశించిన మేర పనులు సాగలేదన్నారు. ఈ మేరకు వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, ఓబీసీ జిల్లా కార్యదర్శి పెంచలప్రసాద్, కోవూరు అధ్యక్షుడు రఘురామయ్య, విడవలూరు అధ్యక్షుడు నాగేంద్ర, కొడవలూరు అధ్యక్షుడు పి. మురళీకృష్ణ, బుచ్చి టౌన్ అధ్యక్షుడు రామిశెట్టి మోహన్‌బాబు, రూరల్ అధ్యక్షుడు రఘురామయ్య, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## ఫ్లారెన్స్ నైటింగేల్‌కు ఘన నివాళులు



**కోవూరు, మే 12ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్లారెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి హెడ్ నర్సు ప్రసూనలత ఆధ్వర్యంలో నర్సులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అతిథులంతా నర్సులు చేస్తున్న సేవలను కొనియాడారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేత, ప్రదానోపాధ్యాయులు నరసింహమూర్తి, అనూప్‌రెడ్డి, వైద్యులు, నర్సులు ఉన్నారు.

## రేవతి గృహ నిర్బంధం



**నెల్లూరు మే12,ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నగర నియో జకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతిని నగరంలోని సంతపేటలో ఉన్న ఆమె నివాసంలో శుక్రవాకం పోలీసులు గృహ నిర్భందం చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి 12వ తారీఖు శుక్రవారం నెల్లూరు జిల్లా కావలి పర్యటన నిమి త్తం వస్తున్న విషయం విధితమే. ఆ పర్యటనలో భాగంగా జరగనున్న సభను అడ్డుకునేందుకు కప్పిర రేవతి ప్రయత్నిస్తుందేమోననే అనుమానం తో ఆమెను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

## జీవో నంబర్ ఒకటి రద్దు హర్షణీయం



**నెల్లూరు మే 12, ప్రభాతవార్త-వైద్యం** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బ్రిటీష్ పాలనలో ప్రవేశపెట్టిన జీవో నంబరు ఒకటిని ఉన్నత న్యాయస్థానం రద్దు చేయడం హర్షించదగ్గవిషయమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధులు పఠాన్.సాబిర్‌ఖాన్, కువ్వారపు.బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం లో వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబిర్‌ఖాన్, బాలాజీలు మాట్లాడుతూ సమాజంలో ప్రజావ్యతిరేక విధానాలు చేపట్టినప్పుడు దానికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులకు వారి గళం విప్పి ఆ బాధలను వినిపించే హక్కు ఉంటుందని, దానిని హరించే విధంగా జగన్ జీవో నంబర్-1ని విడుదల చేశాడని, ఉన్నత న్యాయస్థానం దానిని రద్దు చేసి వైసీపీకి చెంపచెళ్ళు అనిపించిందన్నారు. రాజుకు ప్రజలకు సేవ చేయాలనే ఉన్నతమైన ఆలోచనలు ఉండాలని, జగన్‌లాగా సైకోగా ఉగ్రవాది, ఆర్థిక నేరస్థుడిగా ఉంటూ ప్రజలను హత్యలు చేయించడం, వారిపై దాడులకు పాల్పడడం, ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడని వారు ఆరోపించారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌ని డ్రగ్ రాష్ట్రంగా ఇతర రాష్ట్రాల ప్రజలు పిలిచే స్థాయి తీసుకొచ్చాడని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా ఉండాలన్న, దేశంలోనే అగ్రగామిగా ఉండాలన్నా, అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నా చంద్రబాబునాయుడుని సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## చీకటి జీవోకి తెరపడింది : మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి



**బుచ్చి మే 12 ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కాలని తీసుకొని వచ్చిన జివో నెంబర్ 1కి తెరపడిందని కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించారు.బుచ్చిరెడ్డిపాళెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రజలందరికి సమానమైన స్వేచ్ఛావాయువులు తీసుకొని వచ్చేందుకు రాజ్యాంగాన్ని రచిస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడని ఆయన ఎద్దేవ చేశారు. నువ్వు పాదయాత్ర చేసినప్పుడు,మీ చెల్లెలు షర్మిల పాదయాత్ర చేసినప్పుడు,దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ రక్షణ కల్పించింది తప్ప ఎక్కడ మిమ్మల్ని అడ్డుకోలేదని అన్నారు.నువ్వు చేసి ప్రతి పని కక్షపూరితంగా చేస్తున్నావు ఇది మంచి విధానం కాదని ఆయన హితవు పలికారు.ఈ రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందని అన్నారు. జీవోనెంబర్ -1 తీసుకొని వచ్చి రాష్ట్రంలో ఎక్కడ సభలు పెట్టకూడదు,ర్యాలీలు చేయకూడదు, అంటు జీవోని తీసుకొని వచ్చారు.దీనిని ప్రతిపక్షాలు న్యాయస్దానం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.ఈ జీవోనెంబర్ 1 ని న్యాయస్దానం కొట్టి వేసింది.ఇది ప్రజా విజయం అని ఆయన అభివర్ణించారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో 8 మంది మృతి చెందారు. ఏనాడు చంద్రబాబునాయుడు పాదయాత్రలు అడ్డుకునే ప్రయత్నం చేయలేదని అన్నారు.ఎన్నిసార్లు మీకు కోర్టులు మొటిక్కాయాలు వేసినమీ ప్రభుత్వానికి సిగ్గులేదని విమర్శించారు.చంద్రబాబునాయుడు పాదయాత్రను అడ్డుకున్నారు. పవన్‌కళ్యాణ్ పాదయాత్రను అడ్డుకున్నారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకున్నారు.మీ లాగా భారతదేశంలో ఏప్రభుత్వం చేయలేదని అన్నారు. దుర్మార్గమైన జీవోలు తీసుకొని వచ్చి ప్రజల్ని మోసం చేస్తున్న ప్రభుత్వ వైసిపి ప్రభుత్వం అని ఆయన విమర్శించారు.ఏదిఏమైనప్పటికి హైకోర్టు తీర్పు అద్భుతమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిది చెముకుల కృష్ణ చైతన్య,జిల్లా రైతువిభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,జిల్లా బిసి కార్యదర్శి బత్తల హరికృష్ణా,కావలి వెంకటేశ్వర్లు, వింజం రామనాయుడు ,తాళ్ల నరసింహస్వామి,బండ్ల కొండయ్య,ఇమ్మడి శెట్టి సుబ్బారావు,వల్లూరు శ్రీనివాసులు,దశరద్‌కుమార్, మైనార్టీ నాయకులు అక్తర్,షీబ్బీర్,మహేష్‌నాయుడు,నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గం క్రిష్టయన్ సెల్ అధ్యక్షులు ఉసురుపాటి ప్రసాద్,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

## సిఎంని కలిసిన చేజర్ల సుబ్బారెడ్డి



**ఉదయగిరి మే 12 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి నుండి వైసిపి పార్టీ ముఖ్యనాయకుడైన చేజర్ల సుబ్బారెడ్డి ఆద్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావలి పట్టణాకి విచ్చేసిన సందర్భంగా వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు భారీగా తరలి వెళ్లా రు.వైఎస్ఆర్‌సిపి నాయకుడైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించారు.ఈ సందర్బంగా ముఖ్యమంత్రి చేజర్ల సుబ్బారెడ్డిని అభినందించారు.ఈ సందర్బంగా ఉదయగిరి నియోజ కవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చేజర్ల సుబ్బారెడ్డికి సూచించినట్లు ఆయన తెలిపారు. చేజర్ల సుబ్బారెడ్డి వర్గం ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించబోతున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సేవలో నిమగ్నమైన కాకర్ల ట్రస్టు



**ఉదయగిరి మే 12 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కాకర్ల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ నిర్వహిస్తున్నటు వంటి పలు సేవా కార్యక్రమాల గురించి కాకర్ల ట్రస్టు సభ్యులు మాట్లాడారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సంజీవిని ఆరోగ్య రథం అన్నా,క్యాంటిన్ చలివేంద్రములు నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. 8 వ రోజుఈ రథం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఉన్న గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు చేయడంతోపాటు 162 మంది గ్రామస్తులకు ఉచిత వైద్యాన్ని అందించిందని తెలిపారు.మరియు 84 మంది కంటి చూపు సమస్యకు ఉచితంగా మందులు పంపీణి చేయడం జరిగిందని తెలిపారు. 18 వ రోజు అన్నాక్యాంటిన్ ద్వారా 612 మంది తమ ఆకలిని తీర్చుకున్నారని తెలిపారు. 34 వ రోజు చలివేంద్రం ద్వారా 660 మంది తమ దాహం తీర్చికున్నారని చెప్పారు.కాకర్ల ట్రస్టు ద్వారా ఎంతో మంది ప్రజలు సహాయం పొందడం తమకు ఆనందంగా ఉందని వారు తెలిపారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యలు చర్చ



ఉదయగిరి మే 12 ప్రభాతవార్త ఉదయగిరిలోని ఎంపిడిఒ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ కార్యక్రమాం ఉదయగిరి ఎంపిపి మూలే పద్మజారెడ్డి వినయ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈకార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాలలోని నీటి సమస్యమీద, జగనన్న కాలనీల మీదచర్చి సమావేశం జరిగింది.వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఎంపిపి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార ్యక్రమంలో ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ ,ఉపాధ్యాక్షురాలు శాంతి,గాజుల తాజావుద్దీన్, సుబానీ,తదితరులు పాల్గోన్నారు.

## ఎఎన్ఎంకి ఘన సన్మానం



**ఉదయగిరి మే 12 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం పిహెచ్‌సి పరిధిలోని అప్పసముద్రం ఎఎన్ఎం పద్మను దాసరిపల్లి అంగన్‌వాడీకేంద్రంలో ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్బంగా ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఝాన్సీ పాల్గోని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈకార్య క్రమంలో సిహెచ్ఒ సురేష్, ఎంపిహెచ్ఎ మన్సూర్,అంగన్‌వాడీ టీచర్ వహిదా తదితరులు పాల్గోన్నారు.

## పెన్షనర్ల ఈకెవైసి నమోదు 15వ తేది వరకు పొడిగింపు

**కావలి రూరల్, మే 12 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమ ఆధార్‌కార్డుకు లింక్ కాబడిన ఫోన్ నెంబరుతో ఈకెవైసి చేయించుకోవడానికి ఈ నెల 15వ తేది వరకు గడువు పొడిగించారని కావలి తాలూకా ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య తెలిపారు. ఈ గడువు లోపల ఈకెవైసిని తప్పకుండా చేయించుకోవాలని కోరారు. కావలి పెన్షనర్స్ సౌకర్యార్థం కావలి వెంగళరావునగర్‌లోని 100 రోడ్డులో వున్న మహితాస్ అపార్ట్‌మెంట్, శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూలులో శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు ట్రెజరీ సిబ్బందితో ఈకెవైసి చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ రెండు సెంటర్లలో పెన్షనర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పెన్షనర్లకు తోడ్పాటునందిస్తారని తెలిపారు. ఆధార్‌కార్డుకు ఫోన్ లింక్ అయిందో లేదో, అయితే ఏ నెంబర్‌కు లింక్ అయిందో తెలుసుకు నేందుకు సంఘ అధ్యక్షులు ఆకుల రమణయ్య సెల్ నెం.9985237349కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సంజీవిని ఆరోగ్యరథం - పేదల ఆరోగ్యానికి వరం



వింజమూరు,మే12ప్రభాతవార్త: ఉదయగిరి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కాకర్ల సురేష్ ఏర్పాటు చేసిన సంజీవిని ఆరోగ్యరథం పేదల ఆరోగ్యానికి వరంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు పంచాయతీలోని బిసికాలనీలో చౌడమ్మ దేవాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి విశిష్ట స్పందన లభించింది. బిసికాలనీ, సుజాతనగర్, పాత ఎస్సీకాలనీ, పరిసర ప్రాంతాల నుండి రోగులు అధికసంఖ్యలో విచ్చేసి వ్యాధినిర్ధారణ పరిక్షలు, కంటిరోగ పరిక్షలను ఉచితంగా చేయించుకున్నారు. ఈసందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ పేదలకు ఆరోగ్యవరంగా ఈ ఉచిత వైద్యశిబిరాలు నిలుస్తాయని , స్వచ్ఛందసంస్థలు, కార్పోరేట్ వైద్యశాలలు ఈ వైద్యశిబిరాలను నిర్వహిస్తూ పేదలకు కార్పోరేట్ వైద్యసేవలు అందిస్తారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామ ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించేందుకు సంజీవిని ఆరోగ్య రథం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వైద్యపరిక్షలతోపాటు ఉచితంగా మందులు కూడా అందజేస్తున్నా మన్నారు .అవసరమైన వారికి శస్త్ర చికిత్సలుచేయించేందుకు ట్రస్ట్ ముందుంటుందన్నారు. ఈశిబిరంలో 24మందికి కంటిపరిక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించి ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాకర్ల వెంకటేశ్వరరావ్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ కాలేషా బేగం, అజిత్ , పవన్, ఎఎన్ఎం పద్మ, రోగులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**వింజమూరు,మే12ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం కావలికి వచ్చిన సందర్భంగా వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి కావలిలో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పరిస్థితులను వివరించారు. త్వరలోనే నియోజకవర్గానికి సరైన అభ్యర్థిని ప్రకటించి నేతలకు, కార్యకర్తలకు భరోసా కల్పించే విధంగా చూడాలన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు నిరుత్సాహంతో ఉన్నారని వారిలో ఉత్సాహం నింపేందుకు పార్టీ అభ్యర్థిని ప్రకటించి పార్టీలో నెలకొన్న అసంతృప్తిని తొలగించాలని కోరారు.

## 17న వింజమూరు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**వింజమూరు,మే12ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రారంభించిన యువగళం పాదయాత్ర వెయ్యికిలోమీటర్లు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా ఈనెల 17న వింజమూరులోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని స్థానిక చెన్నకేశవస్వామి ఆలయం నుండి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాదయాత్ర నిర్వహిస్తారని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు తెలిపారు. శుక్రవారం వింజమూరులోని విఆర్ ఫంక్షన్ ప్లాజాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20రోజుల నుండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమం పట్ల ప్రజల్లో ఊహించని స్పందన విశేషంగా కన్పిస్తుందన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌కూడా టిడిపి తో కలిసి పనిచేసేందుకు నిర్ణయించడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, నాయకులు ఎంతో సంతోషంగా 2024 ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పనిచేసేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. గత 4సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజలు చెప్పుకోదగిన ఏఒక్క మంచి పని జరగలేదన్నారు. టిడిపి హయాంలో నియోజకవర్గంలో 3800కోట్ల రూపాయలతో అభివృద్ధిపనులు జరిగాయని నేటికీ ఆ అభివృద్ధి కార్యక్రమాలు కంటికి కన్పిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గోదావరి జిల్లాల్లో అలసట లేకుండా తిరుగుతూ తుఫాన్‌కు నష్టపోయిన రైతులను కలుస్తూ వారిని ఓదారుస్తూ ప్రభుత్వంపై పోరాడేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి రెబల్ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కలిగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారని , ఇటీవల ఆయనకు వైసిపి చేసిన అన్యాయం గురించి వివరించారు . సాటి వ్యక్తిగా మేకపాటి బాధను అర్థం చేసుకొని ఆహ్వానించామన్నారు. మేకపాటి కుటుంబ సభ్యులు వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి ఎంతో సేవచేశారని అలాంటి కుటుంబంలోని ఒక వ్యక్తికి అన్యాయం జరగడం బాధాకరమన్నారు. 4సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి స్థానంలో మరొకరిని నియమించడం దారుణమన్నారు. ఆయన బాధలను అర్థం చేసుకున్నానని పార్టీలో చేరే విషయమై తుది నిర్ణయం చంద్రబాబు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, యన్నం రామచంద్రారెడ్డి , కొండపల్లి వెంకటేశ్వర్లునాయుడు, గురజాల వాసునాయుడు , తిరుపతాచారి, పెరుమాళ్ళు, రవి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలపై సియంని కలిసిన పోసిన వెంకట్రావు



**కావలి రూరల్, మే 12 ప్రభాతవార్త** చుక్కల భూములకు విముక్తి కలిగించేందుకు కావలి పట్టణానికి శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కావలి నియోజకవర్గ వైసిపి దివ్యాంగుల అధ్యక్షులు పోసిన వెంకట్రావు గౌడ్ కలిసి దివ్యాంగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఎస్సీ,ఎస్టీలకు కరెంటు ఉచితంగా ఇస్తున్నట్లు దివ్యాంగులకు కూడా కల్పించాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో దివ్యాంగులకు మోడల్ కాలనీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 60 శాతం కంటేఎక్కువ వున్న దివ్యాంగులకు బ్యాటరీ బండ్లు ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగులకు ఆఫీసు పెట్టుకోవడానికి 2.5 సెంట్ల స్థలం మంజూరు చేయాలని కోరారు. ప్రతి దివ్యాంగుడుకు పెళ్లితో సంబంధం లేకుండా ఇంటి స్థలం కేటాయించాలని తెలిపారు.

## వైభవంగా లక్ష మల్లెపూలతో పూజ



**కోవూరు, మే 12ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, పంచామృత స్తపన, సహస్ర నామార్చన కార్యక్రమాలు , అభిషేక పూజలు ఘనంగా సాగుతున్నాయి. ఈ సందర్భాన్ని పుస్కరించుకుని భక్తులచే లక్ష మల్లెపూలతో సామూహిక పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి, పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా అత్తిపల్లి శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా హనుమత్ గాయత్రి హోమం



**కోవూరు, మే 12ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో హనుమత్ గాయత్రి హోమాన్ని సాంప్రదా యబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో విశ్వ క్సేన ఆరాధనం, పుణ్యాహవనం, పంచగవ్యారాధన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలు తలపల నవీన్, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ ప్రదాన అర్చకులు నాగరాజాచార్యులు, రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పలువురు నేతల ముందస్తు అరెస్ట్‌లు



**కావలి, మే 12 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం కావలి పర్యటన సందర్భంగా పలువురు నేతలను ముందస్తుగా అరెస్ట్‌లు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో అఖిలపక్షం పార్టీల కన్వీనర్ కరవది భాస్కర్, తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి జ్యోతిబాబురావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి నేత మందా కిరణ్‌లు వున్నారు. వారిని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొంత మంది నేతలకు ముందుగా నోటీసులు అందజేశారు.

## కావలి ముఖ్యమంత్రి పర్యటనలో ఆసక్తికర సన్నివేశాలు

**కావలి, మే 12 ప్రభాతవార్త** శుక్రవారం కావలికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో పలు ఆసక్తికరమైన సన్నివేశాలు చర్చకు తావిచ్చాయి. కావలి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో రూపొందించిన హెలిప్యాడ్‌లో సియం 11 గంటలకు హెలికాప్టర్‌లో దిగారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిలు ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. కావలిలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ పోలీస్ బలగాల మధ్య సియం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక బస్సు కాన్వాయ్ హెలిప్యాడ్ నుంచి ఉదయగిరి రోడ్డులోని సభాస్థలికి వెళ్లింది. ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండపల్లి భరత్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సియం కాన్వాయ్‌ని అడ్డ తగులుతూ చేపట్టిన నిరసన నినాదాల ప్రదర్శన తీవ్ర ఉద్రిక్తతలు దారిదీసింది. పోలీసులకు పెనుసవాల్‌గా మారింది. బిజెపి నేతల అరెస్ట్‌తో అక్కడ సద్దుమణిగింది.సియం కాన్వాయ్‌కు అడుగడుగునా మహిళలు పూలు చల్లుతూ చేతులు ఊపుతూ కేరింతలు కొడుతూ జగన్‌కు స్వాగతం పలికారు.సభాస్థలి వద్ద చుక్కల భూముల రైతులతో ముచ్చటించారు. వారితో ఫొటో దిగారు. పేరు పేరున అడిగి తెలుసుకున్నారు. జగన్‌ను చూసిన జనం ఒక్కసారిగా గ్యాలరీలో జగన్ బొమ్మలను చూపుతూ జగనన్నా అంటూ కేకలు పెట్టారు. వారి కేకలకు జగన్ చిరుమందహాసంతో చేతులు పైకెత్తి నమస్కరించారు. జ్యోతిప్రజ్వలన సమయంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిల ఇద్దరి చేతులను పట్టుకొని వారిద్దరి చేతుల మీదుగా సియం జ్యోతిప్రజ్వలన చేయించడం చర్చనీయాంశమైంది.ఈ సభలో జిల్లా కలెక్టర్ స్వాగతోపన్యాసం, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఉపన్యాసం తర్వాత సియం జగన్ మాట్లాడారు. దీనికి ముందు చుక్కల భూములకు సంబంధించిన ఓ మహిళా రైతు, మరో రైతు చేత మాట్లాడించారు. ఇక ఎవరికి మాట్లాడేందుకు అవకాశం కల్పించలేదు. ప్రత్యేకంగా రూపొందించిన గ్యాలరీలు ఎక్కువగా మహిళలతో నిండిపోయాయి. పొదుపు మహిళలు, ఉపాధి హామీ పథకం మహిళలు, సచివాలయాల మహిళలు, వివిధ మండలాల గ్రామాల్లోని మహిళలు, వైసిపి కార్యకర్తలతో గ్యాలరీలు నిండిపోయాయి. గ్యాలరీలలో కూర్చున్న జనానికి గాలాడక చమటతో తడిచి ముద్దయ్యారు. ఒక్కసారి సభా ప్రాంగణంలోకి అడుగుపెడితే ఇక బయటకు వెళ్లేందుకు వీలు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు. కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అడుగడుగునా తనిఖీలే.పాత్రికేయులకు కొద్దిపాటి కష్టాలు. పాసులున్న వారినే నకసిక పర్యంతం తనిఖీ చేసి పెన్నులను కూడా సెక్యూరిటీ లాగేసుకున్నారు. ఇక పాత్రికేయులు ఏమి చేయలేక మౌనం పాటించాల్సి వచ్చింది. భారీగా జగనన్న కటౌట్లతో హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నేతలు ముంచెత్తారు.ఈ భారీ కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## సిఎంని కలిసిన జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి



**నెల్లూరు సిటీ మే 12 ప్రభాతవార్త** కావలి పర్యటనలో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని జిల్లా వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి కలిశారు .చుక్కల భూములను నిషేదిత జాబితా నుండి తొలగించి,రైతులకు హక్కు పత్రాలను పంపిణి చేయాడానికి వచ్చిన సిఎంకి ఆయన స్వాగతం పలికారు.

## రైతు బాధవుడు జగనన్న - ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

**ఆత్మకూరు,మే12ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లాగే రైతులకోసం అనేక సంస్కరణలు తెచ్చి దశాబ్ద కాలంగా ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతు బాధవుడని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. కావలి కేంద్రంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దశాబ్దకాలంగా రాష్ట్రంలో ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యను పరిష్కరించడంతో రాష్ట్రంలని 97,471రైతు కుటుంబాలకు 2,06,171 ఎకరాల్లో నిషేదిత భూముల జాబితా నుడి తొలగించబడ్డాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 23,023 సర్వే నెంబర్లలో 43,270 ఎకరాల్లోచుక్కల భూముల రైతుల సమస్యకు పరిష్కారం దొరిందని నియోజకవర్గంలో 5907 సర్వే నెంబర్లలో 17,057 ఎకరాల్లో సమస్య పరిష్కారమైందన్నారు. ఇప్పటివరకు చుక్కల భూముల సమస్యలను ఎదుర్కొంటూ కార్యాలయాల చుట్టూ తిరిగిన రైతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన మాట మేరకు ఒక్క సంతకంతో సమస్య పరిష్కారమైందన్నారు. నిషేదిత భూముల జాబితాల నుండి చుక్కల భూములను తొలగించడంతో క్రయ, విక్రయాలు, రిజిస్ట్రేషన్‌లు , పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందేందుకు రైతులు అన్ని విధాలుగా అర్హత సాధించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ రైతుల తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

## రాజశేఖర్‌రెడ్డి బాటలో పయనిస్తున్న జగనన్న



**కావలి, మే 12 ప్రభాతవార్త** ఎన్నో ఏళ్లుగా చుక్కల భూముల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతన్నల సమస్యల పరిష్కారానికి కావలి వేదికగా చేసుకొని ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం రైతన్నలకు నిజమైన పండుగ రోజు అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపల్ మినీ స్టేడియంలో శుక్రవారం జరిగిన సియం బహిరంగ సభలో ఎమ్మెల్యే పాల్గొని తనదైన శైలిలో మాట్లాడారు. సియం జగనన్న రైతుల పక్షపాతి అని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో తనయుడు జగన్మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తూ రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. నెల్లూరు జిల్లాలో 43 వేల ఎకరాల చుక్కల భూములు వున్నాయన్నారు. ఈ నిషేధిత జాబితా నుంచి భూములకు విముక్తి కల్పిస్తూ కావలిలో ముఖ్యమంత్రి చర్యలు చేపట్టడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఇది రైతాంగానికి ఎంతో ఉపయోగకరమన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యార్థుల చదువుల కోసం కోట్లు ఖర్చు పెట్టి పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజల స్వాగతం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఇంటింటికి తలుపుతట్టి పెన్షన్ అందిస్తున్న గొప్ప సియం జగనన్న అని కొనియాడారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి జగనన్న వల్లే సాధ్యమైందన్నారు. రామాయపట్నం పోర్టు,జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు త్వరలో పూర్తవుతాయన్నారు. చంద్రబాబు పాలనలో శంఖుస్థాపన శిలాఫలకాలే తప్ప అభివృద్ధి లేదన్నారు. కావలి పెద్దచెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేస్తే ఏడెనిమిది వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఇది రైతాంగానికి ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. సంగం బ్యారేజి నుంచి కావలికి నీరు వచ్చేందుకు బైపాస్ కెనాల్ నిర్మాణం చేపట్టాల్సి వుందన్నారు. కావలి పట్టణ ట్రంకురోడ్డు విస్తరణకు అదనంగా నిధులు మంజూరు చేయాలన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో కావలి ఇందిరమ్మ కాలనీలో ఆరు వేల ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అవి అసంపూర్తిగా వున్నాయని వాటిని పూర్తి చేసేందుకు నిధులు కావాలన్నారు. జగనన్నను మళ్లీమళ్లీ సియం కావాలని జనం కోరుకుంటున్నారన్నారు. జగనన్న అన్నట్లు వైనాట్ 175 తప్పకుండా గెలుస్తామన్నారు. జగనన్న కావలికి రావడం చాలా సంతోషంగా వుందన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో నూరుశాతం ఫలితాలు






**మర్రిపాడు,మే12ప్రభాతవార్త:**జిల్లాలోని కృష్ణాపురం జవహర్‌నవోదయ విద్యాలయంలో సిబిఎస్‌సి సీనియర్ ఇంటర్ పరిక్షా ఫలితాల్లో నూరుశాతం ఫలితాలు సాధించినట్లు ఆ విద్యాలయ ప్రిన్స్‌పాల్ శ్రీనివాసరావ్ తెలిపారు. ఈవిద్యాలయం నుంచి 79మంది విద్యార్థులు పరిక్షలు వ్రాయగా 79మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. వీరిలో రాముల కార్తీక్ 472మార్కులు,చింతం గోపీకృష్ణ 449మార్కులు, గంగినేని రుషికేశవ్ 443 మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను నవోదయ విద్యాలయం తరపున ప్రిన్స్‌పాల్ శ్రీనివాసరావ్ అభినందించారు.

## సీబీఎస్‌ఈ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల విజయధుందుభి




**నెల్లూరు,మే12 ప్రభాతవార్త-విద్య** శుక్రవారం విడుదలైన సిబిఎస్‌ఈ 10వ తరగతి ఫలితాల్లో నగరంలోని స్థానిక గోమతి నగర్ నారాయణ సిబిఎస్సీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనపరిచి విజయధుందుభి మోగించారు. సిహెచ్.రూప 484 మారు ్కలతో ప్రథమస్థానాన్ని కైవశం చేసుకుని సత్తా చాటింది. అలాగే కే.దీక్షిత 483మార్కులతో ద్వితీయస్థానం, కే.మోరూప్482 మార్కులతో తృతీయ స్థానాన్ని దక్కించు కున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు స్థానిక పాఠశాలలో అబినందన కార్యక్రమాన్ని చేపట్టారు. నారాయణ విద్యాసంస్థల జిఎం విజయభాస్కర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతు ఇంటర్, నీట్, సిబిఎస్ ఇలా ఏ పరీక్షల్లో అయినా తమ విద్యార్థులు ప్రథమర్యాంకులు సాధించటం గర్వకారణమన్నారు. ప్రస్తుతం విడుదలైన సిబిఎస్సీ పలితాల్లో 76మంది విద్యార్థులు పరీక్షలకు హారకు అయితే నూరు శాతం ఉతీర్ణ సాధించి సత్తా చాటారన్నారు. అలాగే ధనలక్ష్మీపురంలోని 37మంది విద్యా రులకు 37 మంది ఉతీర్ణత సాధించారన్నారు. తమ విద్యార్థులు నలుగురు 480కి పైగా మార్కులు సా ధించటం జరి గిందన్నారు. 450కిపైగా మార్కులను 19శాతం మంది, 400కిపైగా మార్కులను 41శాతం మంది సాధించి సత్తా చాటారన్నారు. ఒత్తిడి లేని విద్యను ఉత్తమ అధ్యాపకబృందంచే బోధించటం ద్వారా ఇంతటి ఫలితాలు సాదించటం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభి నందించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంలు మధుసూదన్‌రెడ్డి,రవివర్మ, ప్రిన్సిపాల్స్ సుధీర్, వరలక్ష్మి రీజనల్ ఇన్‌చార్జ్ ఆధిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి మేరిగ మురళీధర్‌కు సియం ఆత్మీయ పలకరింపు



**రాపూరు,మే12ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సి మేరిగ మురళీధర్‌ను శుక్రవారం కావలి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు. కావలి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెలిప్యాడ్ వద్దరాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎమ్మెల్సి మేరిగ మురళీధర్ కలిసి పుష్ప గుచ్చం అందజెసి స్వాగతంపలికారు. ఈ సందర్భంగా ఎలా వున్నారంటూ మేరిగ మురళీధర్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అప్యాయంగా పలకరించినట్లు తెలిసింది.

## అందరి సమిష్టి కృషితోనే శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం



పెంచలకోన(రాపూరు),మే12ప్రభాతవార్త పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి ఈ నెల1వ తేది నుండి 7వ తేది వరకు నిర్వహించిన బ్రహ్మోత్సావాలు అందరి సమిష్టికృషితోనే విజయవంతంగా ముగిసినట్లు దేవస్థానం సహాయక కార్యనిర్వహణాధికారికోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెంచలకోనలోని దేవస్థాన సమావేశ మందిరంలో ఆయన విలేకర్ల సమావేశంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి బ్రహ్మోత్సవాల విజయవంతానికి రాష్ట కమ్యూనిటీడెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లిరాంకుమార్ రెడ్డి, వెంకటగిరి శాసనసభ్యుడు ఆనం రామనారాయణ రెడ్డి, దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిలతోపాటు జిల్లా కలెక్టర్ హరినారాయణన్,జిల్లా ఏస్పీ తిరుమలేశ్వర రెడ్డిలు అందించిన సహకారం ఎనలేనిదన్నారు.దీంతో పాటు విరితో పాటు రాపూరు రెవెన్యూ శాఖ, మండల అభివృద్ధి శాఖ, వెంకటగిరి మున్సిపాలిటీ వారు,రాపూరుపోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ వారు పూర్తి సహకారం అందించినట్లు తెలిపారు.ముఖ్యంగాస్వామి వారి బ్రహ్మోత్సవాల విశిష్టతను రాష్టంలోని ప్రజలందరికి తెలియ చెప్పేలా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిడియాచేసిన ప్రచారం ఎనలేనిదని దీని వల్ల స్వామివారి వైభవాన్ని అందరికి తెలియ చెప్పారని మీడియా వారికి ప్రత్యేకంగాఅయన దన్యవాదాలు తెలిపారు. అనంతరం రాపూరు మండలంలోని పలువురు మీడియా ప్రతినిధులకు స్వామి వారిదర్శనం కల్పించి, స్వామి వారి తీర్ధ ప్రసాదాలతో పాటు, వేదపండితులచే వేద మంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేశారు. బ్రహ్మోత్సవాలలో నిరంతరం స్వామి వారి సేవలను అలుపులేకుండా నిర్వహించిన అర్చక స్వాములకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సైదాదుపల్లిలో గడప గడపకు ఎమ్మార్పిఎస్



రాపూరు,మే12ప్రభాతవార్త రాపూరు మండలంలోని సైదాదుపల్లి గ్రామంలో గడప గడపకు ఎమ్మార్పిఎస్ కార్యక్రమాన్ని శుక్రవారం వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మార్పిఎస్ ఇన్‌చార్జ్ గోవిందు రంగయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుూత మన ఆత్మగౌరవాన్ని మనము కాపాడుకోవాలని సూచించారు. మాదిగలు అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్నికాపాడుకోవాలసిన అవసరం ఎంతైనా వుందన్నారు. మండల పరిషత్ ఆధ్యక్షురాలు కుమ్మరిగుంట రెస్ట్ రూంకి తాళంవేయడం అంటే మాదిగల అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. సమాజంలో బలమైన వర్గంగా మాదిగలువున్నప్పటికి,మాదిగలు లేరనే ప్రచారం వుందని, దీన్ని తిప్పికోట్టాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. జాతిని మొత్తంఎకం చేసి మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వని ఏ పార్టీకైనా తగిణ గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు ఎద్దుల నాగయ్య, అంకయ్య, శాసం మనోహర్, అశోక్, పలువురు నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## సాల్మాన్‌పురం శ్మశానం అభివృద్ధి చేయండి



బుచ్చి మే 12 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలం బిజెపి మండల పార్టీ కార్యలయంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి వై రోశిరెడ్డి ఆద్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రోశిరెడ్డి మాట్లాడుతు పెనుబల్లి పంచాయితీలోని సాలుమానుపురం గ్రామం ఏర్పాటై సుమారు 40 సంవత్సరాలు పూర్తిఅవుతున్నప్పటికి నేటికి శ్మశానం లేదని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా మా గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. గ్రామంలో మూడు చోట్ల ప్రభుత్వ భూమి ఉన్నది దానిని స్మశాన వాటికకు ఇవ్వాలని గతంలో స్థానిక తహసిల్దారు, ఆర్‌డిఒ,జిల్లా కలెక్టర్‌కి విన్నవించుకోవగా వారు స్పందించి ఆ భూమిని సాలుమానుపురం శ్మశానానికి కేటాయించాల్సిందిగా ఆదేశాలు జారి చేశారు. అయినా నేటికి ఆ ఆదేశాలు బేఖాతరు చేశారు,ఈ మద్యకాలంలో గ్రామంలో గడగడపకు విచ్చేసిన కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఐదు లక్షల రూపాయాలు ఇవ్వడం సంతోషకరంగా ఉంది,ఆయన ఇచ్చిన అమౌంట్ 5 లక్షలు శ్మశానానం ఏర్పాటు చేయడానికి సరిపోదు కావున ఇప ్పటికైనాఅధికారులు ఇచ్చిన ఆదేశాలతో గ్రామంలోని ప్రభుత్వ భూమిని శ్మశానికి కేటాయించి దాని అభివృద్దికి ఎమ్మెల్యే ప్రకటించిన మొత్తాన్ని ఉపయోగించాలని కోరారు.

## జీవో నెంబర్ 1 కోట్టి వేయడం సంతోషం



వెంకటాచలం మే 12 ప్రభాతవార్త ప్రభుత్వ జారీ చేసిన జీవో నెంబర్ 1 హైకోర్టు వేయడం ప్రభుత్వానికి చెంపదెబ్బలాంటిది మండల టిడిపి అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ తెలిపారు.శుక్రవారం వెంకటాచలం టిడిపి కార్యలయంలో విలేకర్లు సమావేశమే ఏర్పాటు చేసి మాట్లాడారు.ప్రజలు ప్రతి పక్షాలు ఉద్యోగ కార్మిక సంఘాలు పాదయాత్రలు చేయకుండా సభలు పెట్టకుండా రోడ్డుపై నిరసన తెలపకుండా నియంత్రణ పోకడాలకు నిదర్శనం అన్నారు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈకార్యక్రములో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోమ్మిన సురేంద్ర,మెదరమిట్ల కోదండనాయడు, వలిపి మునుస్వామి, సతీష్,చక్రధర్,మండల మణి,తదితరులు పాల్గొన్నారు

## గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతులు




రాపూరు,మే12ప్రభాతవార్త రాపూరు గ్రం ధాలయంలో విద్యార్దులకు వేసివి శిక్షణా తరగతులు శుక్రవారం గ్రందాలయ అధికారిణి,సహాయకుడుధనమ్మ, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయానికి వచ్చిన విద్యార్దులకు పుస్తక పఠనం ద్వారా చేకూరే లాభాలను వివరించారు. అనంతరం విద్యార్దులకు క్విజ్ పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు.పెద్ద ఎత్తున విద్యార్థినీ,విద్యార్దులు ఈ వేసవి శిక్షణా తరగతులకు హాజరైనారు.